ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## రాములవారి సాక్షిగా చెబుతున్నా తెలంగాణ లో మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే

\- సీఎం రేవంత్




MONDAY 19TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 288 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 19 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 288 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టీడీపీని దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను

# బొందపెట్టాలి!

- -బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యిలో పాతిపెట్టాలి
- -ఊర్లలో ఆ పార్టీ దిమ్మెలు కూలాలి
- -అదే ఎన్టీఆర్‌కు ఘనమైన నివాళి అవుతుంది
- -ఎన్టీఆర్, వైఎస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో సంక్షేమం
- -అందుకు మంత్రివర్గ సహచరులు సహకరిస్తున్నారు
- -మునిసిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరాలి
- -2034 వరకూ అధికారంలో ఉంటాం
- -ఖమ్మం జిల్లా మద్దులపల్లి సభలో సీఎం రేవంత్?రెడ్డి
- -కమ్యూనిస్టుల పోరాటాలే.. కాంగ్రెస్ సర్కారు చట్టాలు
- -వారి సహకారంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం
- -సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



కొత్తగూడెం, జనవరి 18 (అక్షరం న్యూస్): ఎన్టీఆర్?, వైఎస్సార్?లను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి చెప్పారు. అందుకు సహచర మంత్రులు తనకు సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా, వారి కుటుంబాలు వేరే పార్టీలో ఉన్నా.. ఎన్టీఆర్?, వైఎస్? రాజశేఖర్?రెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికే చాటి చెప్పిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని సగర్వంగా చెబుతున్నానని రేవంత్? పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అప్పట్లో ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అలాగే రైతులు, పేదల సంక్షేమం కోసం వైఎస్? రాజశేఖర్?రెడ్డి ఎంతగానో పాటుపడ్డారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వీరిద్దరి పేర్లు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని రేవంత్?రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన ఖమ్మం రూరల్? మండలంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్?, పొంగులేటి, తుమ్మల, శ్రీహరితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్? మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

అదే నందమూరి తారకరామారావుకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్?కు అభిమానులు, నారా చంద్రబాబుకు సహచరులు, అనుచరులు ఉన్నారని చెప్పారు. తెలంగాణలో తెలుగుదేశం ఉండొద్దని కక్ష కట్టి.. ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన చంద్రశేఖర్?రావును, బీఆర్?ఎచవతీతీచ?సను సమూలంగా వందమీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలని, ఊర్లలో బీఆర్?ఎస్? దిమ్మెలు కూలాలని పేర్కొన్నారు. అప్పుడే ఎన్టీఆర్?కు నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందని సీఎం చెప్పారు. బీఆర్?ఎచవతీతీచ?సను బొంద పెట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్టీఆర్? వర్ధంతి (జనవరి 18) విషాదకరమైన రోజని సీఎం రేవంత్? చెప్పారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలి, వారి కళ్లలో ఆనందం చూడాలని రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఎన్టీఆర్?.. పేదలకు తెల్ల అన్నం తినే అవకాశం కల్పించారని తెలిపారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన

## నైనీ టెండర్లు రద్దు

- -నిబంధనలు విధించింది సింగరేణి బోర్డే
- -ఇందులో ప్రభుత్వానికి సంబంధంలేదు
- -నీచ రాజకీయాలకు దిగజారేవాణ్ని కాదు
- -కట్టుకథలు ప్రసారం చేస్తే ఊరుకోం
- -మీడియాతో ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్, జనవరి 18 ): ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ టెండర్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అయితే బొగ్గు గని కోసం టెండర్లు పిలిచిందీ, టెండర్ నిబంధనలు విధించిందీ.. సింగరేణి పాలక మండలి మాత్రమేనని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

### కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది
### ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు



సింగూరు/కలియాబోర్, జనవరి 18: తృణమూల్? కాంగ్రెస్? పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్? సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్?లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్?లోని హుగ్లీ జిల్లా సింగూర్?లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్?లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్? ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్? హింద్? ఫౌజ్? సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది.



- -మేడారంలో సమావేశం.. కీలక నిర్ణయాలు
- -2027 గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు
- -మెట్రో రెండో దశ భూసేకరణకు పచ్చజెండా



## మునిసిపల్ ఎన్నికలకు

# గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్/వరంగల్, జనవరి 18 : రాష్ట్రంలో మునిసిపల్? ఎన్నికల నిర్వహణకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో ఈ ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఆదివారం ములుగు జిల్లా మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి సీతక్కతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 27వ మంత్రిమండలి సమావేశం సమ్మక్క సారలమ్మలు కొలువై ఉన్న మేడారంలో నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లు, 2,996 వార్డు సభ్యుల పదవీకాలం పూర్తయినందున.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. డెడికేషన్ కమిషన్ ఇప్పటికే నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు

-మిగతా 2లో..

## ప్రైవేట్ స్కూల్ ఫీజులపై బ్రేకింగ్ నిర్ణయం.. తల్లిదండ్రులకు ఊరట



హైదరాబాద్, జనవరి 18 ):

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ట్యూషన్ ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఫీజుల నియంత్రణ చట్టాన్ని వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాల ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

మున్సిపల్ ఎన్నికల అనంతరం జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రతిపాదిత చట్టం ప్రకారం, రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రతి రెండేళ్లకు ఒకసారి గరిష్ఠంగా

# టీడీపీని దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి!

పథకాన్ని.. నేడు ఇంకా వినూత్నంగా పేదలకు అందుబాటులోకి తీసుకెళ్లేందుకు మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి కష్టపడి పనిచేస్తున్నారని రేవంత్? చెప్పారు. రాష్ట్రంలో 3.15 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రేషన్? కార్డు రావాలంటే ఉన్నోళ్లు ఎవరైనా చనిపోవాలన్న పరిస్థితి ఉండేదని.. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికీరేషన్? కార్డు అందేలా చూస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా రేషన్? కార్డు రాని పేదవారు ఉంటే కార్డు ఇవ్వాలని ఉత్తమ్?కుమార్?రెడ్డికి సూచించారు. ఇక 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే ఫైలుపై పెట్టిన వ్యక్తి వైఎస్? రాజశేఖర్?రెడ్డి అని రేవంత్? అన్నారు. నాడు ఏడు గంటల ఉచిత కరెంటుతో ప్రారంభమైన పథకం నేడు పేదలు, రైతులకు అవసరమైన 30 లక్షల పంపుసెట్లకు 24 గంటలూ ఉచిత విద్యుత్తు అందించే స్థాయికి చేరిందని చెప్పారు.

అలాగే 55 లక్షల పేదల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇస్తున్నామన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో కేసీఆర్? డబుల్?బెడ్?రూం అని ఊరించాడని, ఎవరికైనా డబుల్?బెడ్?రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన గృహనిర్మాణ శాఖను పునరుద్ధరించి.. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పేదవాళ్ల కళ్లలో ఆనందం చూడడానికి 4.50 లక్షల ఇళు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఏప్రిల్? తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్? తీసుకుంటుందని తెలిపారు. పదేళ్లు చంద్రశేఖర్?రావు చేతికి రూ.20 లక్షల కోట్లు వచ్చాయని.. అవి ఎక్కడికి పోయాయో తెలియదని చెప్పారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఇళ్లు కట్టి ఉన్నా పదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లకు దక్కేవని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి పేదవాడికీ ఇల్లు మంజూరు చేసి ఆత్మగౌరవంతో బతికేలా పథకం కొనసాగిస్తోందన్నారు. ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బీఆర్?ఎస్? నేతలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారని రేవంత్? ఆరోపించారు. అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నాడు మాయలేడి రూపంలో నేడు సోషల్? మీడియా రూపంలో వస్తున్నారన్నారు.

2034 వరకు అధికారం కాంగటచవతీతీచ?సదే..

1994 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్? అధికారంలో ఉందని, 2014-2023 వరకు బీఆర్?ఎస్? ఉందని.. 2023 నుంచి 2034 వరకు కాంగ్రెసే అధికారంలో ఉంటుందని రేవంత్?రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందుతోందని, 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఆడబిడ్డ చేతిలో నగదు ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రూ.350 కోట్లు వెచ్చించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని వివరించారు. రూ.27 వేల కోట్లు సున్నా వడ్డీ కింద రుణాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నర్సింగ్? విద్యార్థులకు విదేశాల్లో మంచి డిమాండ్? ఉందన్నారు. 40 ఏళ్ల నుంచి రావణకాష్ఠంలా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చిన తర్వాత జనగణన, కులగణన చేసి.. ఆ దామాషా ప్రకారమే రాజకీయ అవకాశాలు, నిధుల కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో ఎన్నో విజయాలు సాధించామని, సామాజిక సమస్యలు పరిష్కరించామని, సంక్షేమ పథకాలు అమలు చేశామని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపించడానికి భారత్? ఫ్యూచర్? సిటీ నిర్మించుకుంటున్నామని వివరించారు.

అదృష్టం కలిసొచ్చింది.. అయినా అందరి సహకారంతో..

'రాబోయే మునిసిపల్? ఎన్నికల్లో కూడా కాంగ్రెస్? జెండా ఎగరవేయాలి. చిన్న చిన్న విషయాలు ఏమున్నా అంతర్గత సమావేశాల్లో మాట్లాడుకోవాలి' అని రేవంత్? కాంగ్రెస్? శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా, రాష్ట్ర అధ్యక్షుడు ఎవరికి బీఫాం ఇస్తే వారి గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని, అవి బేదాభిప్రాయాలుగా మారకూడదని అన్నారు. "కొన్నిసార్లు అవకాశం ఆలస్యంగా వస్తుంది. కొన్నిసార్లు తొందరగా కూడా వస్తుంది. నాకు అదృష్టం కలిసొచ్చింది. నా కంటే అనుభవజ్ఞులు ఉన్నా.. ఏ మంత్రి పదవీ చేపట్టకుండానే రాజకీయ జీవితంలో 18వ ఏట అడుగుపెట్టే సమయానికే ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం దక్కింది. కష్టాన్ని నమ్ముకుని, క్రమశిక్షణతో పని చేస్తే పార్టీ పెద్దలు నాకు సీఎంగా అవకాశం ఇచ్చారు. సీనియర్లు ఉన్నా, ప్రభుత్వాన్ని నడపడంలో అందరూ నాకు పూర్తిగా సహకరించారు. దిగ్విజయంగా రెండేళ్లు పాలన సాగించాం. మునిసిపల్? ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో నూటికి నూరుశాతం కాంగ్రెస్? జెండా ఎగరాలి. బీఆర్?ఎచవతీతీచ?సను బొందపెట్టాలి. బీజేపీ ఆనవాళు కూడా ఖమ్మం జిల్లాలో లేవు. గత ప్రభుత్వం భద్రాచలం ఆలయానికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్? ప్రభుత్వం నిధులివ్వడంతో భూ సేకరణ కూడా పూర్తయింది. త్వరలోనే భద్రాచలం ఆలయాన్ని అయోధ్య రామ మందిరాన్ని తలపించేలా నిర్మాణం చేసుకుందాం" అని సీఎం రేవంత్?రెడ్డి చెప్పారు.

# నైనీ టెండర్లు రద్దు

దేశంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలు బొగ్గు బ్లాకుల కోసం ఏ నిబంధనలు విధించాయో అధ్యయనం చేసి.. తిరిగి టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆదివారం 'బొగ్గు కోసం నీచ కథనం' శీర్షికతో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్? సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసిన వ్యాసంపై భట్టి స్పందించారు. ఈ మేరకు ప్రజాభవన్?లో విలేకరులతో మాట్లాడారు. "నైనీ కోల్? బ్లాక్? టెండర్లు పిలిచింది సింగరేణి సంస్థ, బోర్డు మాత్రమే. ఈ మాత్రం జ్ఞానం లేకుండా తోచింది రాయడం సరికాదు. టెండర్?లో సైట్? విజిట్? నిబంధన పెట్టారని రాశారు. ఆ ప్రాంతం క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నందున.. స్థలాన్ని పరిశీలించి టెండర్లు వేయాలనేది నిబంధన. చాలా సంస్థల్లో ఈ నిబంధనలున్నాయి" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికో, అధికార హోదాను అనుభవించడానికో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవ చేయడానికి, సమాజంలో మార్పు తేవాలన్న ప్రత్యేక లక్ష్యంతో వచ్చానని తెలిపారు. దారిదోపిడీదారులు, బందిపోట్ల నుంచి తెలంగాణ ఆస్తులు, వనరులను రక్షించి.. వాటిని ప్రజలకు అందజేయడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. నీచ, నికృష్టపు రాజకీయాల కోసం దిగజారిపోయే వీక్? క్యారెక్టర్? తనది కాదన్నారు.


తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికే..

కట్టుకథ, పిట్టకథను అల్లి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికి కథనం రాశారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆరోపించారు. ఎవరైనా నిజాయితీగా ఉండటమే కాదని, నిజాయితీగా కనిపించాలని వ్యాఖ్యానించారు. "రాష్ట్రంలో బొగ్గు గనుల కోసమే కొన్ని వార్తా కథనాలు వడ్డిస్తున్నారంటూ ఆంధ్రజ్యోతిలో కథనం రాశారు. అందులో నా పేరు కూడా పెట్టారు. సింగరేణి కాలరీస్? ఆస్తులు, బొగ్గు గనులు తెలంగాణ ప్రజల ఆత్మ. ఆ ఆస్తులను, ఆత్మను కాపాడి.. భవిష్యత్తు తరాలకు అందించడమే నా లక్ష్యం. రాధాకృష్ణ లాగా ఏదిపడితే అది రాయను.. మాట్లాడను" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను ప్రత్యేక లక్ష్యం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, దారిదోపిడీగాళ్లు, గద్దల్లాంటివారు సమాజం మీదపడి. పీక్కుతింటుంటే.. ఆ దోపిడీ నుంచి ప్రజలను రక్షించడానికి వచ్చానని తెలిపారు. తన జీవితం ఎల్లప్పుడూ పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. కథనం రాసినవారికి ఎవరిమీదనో ప్రేమ ఉండొచ్చునన్నారు. గతంలో తాను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్? రాజశేఖర్?రెడ్డితో సన్నిహితంగా ఉండేవాడినని, అందుకు ఆయనపై కోపంతో తన మీద కథనం రాశారని ఆరోపించారు.

కథనాలు అల్లి ప్రసారం చేస్తే ఊరుకోం..

రాధాకృష్ణ రాసిన కథనం ఉద్దేశం ఏదైనా.. బెన్?ఫిట్? ఆఫ్? డౌట్? కింద నైనీ టెండర్లను రద్దు చేయాలని సింగరేణి సంస్థను ఆదేశించానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇతర విషయాలను తాను, ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తేల్చుకుంటామని, ఆయన ఏ ఉద్దేశంతో కథనం రాశారో తెలుసుకొని తరువాత చెబుతానని అన్నారు. "మీ మధ్య వైరాన్ని మీరిద్దరే తేల్చుకోవాలి. మీ ప్రయోజనం కోసం రాష్ట్రాన్ని, పాలనను, మంత్రులను, అధికారులను లాగుతామంటే చూస్తూ ఊరుకోం. ఏ చానల్? కూడా కథనాలు అల్లి.. ప్రసారం చేస్తామంటే (మంత్రి, ఐఏఎచవతీతీచ?సపై ఎన్?టీవీ ప్రసారం చేసిన కథనాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ) ఊరుకోం. ముఖ్యమంత్రి, మంత్రులం రాష్ట్ర ప్రయోజనాల కోసం విస్తృతంగా పనిచేస్తున్నాం. చిల్లర కథనాలకు భయపడే వారెవరూ లేరు" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను ఈ బాధ్యతల్లో ఉన్నంతకాలం దోపిడీదారులను, వ్యవస్థీకృతమైన క్రిమినల్స్?ను తెలంగాణ ఆస్తులపై, వ్యవస్థలపై పడకుండా అడ్డుకుంటానన్నారు.

# రాములవారి సాక్షిగా చెబుతున్నా తెలంగాణ లో మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే




-ఖమ్మం జిల్లాలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ, రాబోయే ఎన్నికల్లోనూ తెలంగాణలో కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్సేనని ఆయన స్పష్టం చేశారు. విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ, "రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఎవరో వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు, కానీ వచ్చేవాడు ఎవడూ లేడు" అని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారు ఇప్పుడు ఓడిపోయి ఫామ్ హౌస్?లకే పరిమితమయ్యారని, ప్రజలు వారిని పూర్తిగా విస్మరించారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

భద్రాద్రి సీతారామచంద్రస్వామి సాక్షిగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరో పదేళ్లపాటు నిరాటంకంగా కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రతినబూనారు. తమ ప్రభుత్వం కేవలం అధికార దాహంతో కాకుండా, పేదల సంక్షేమం మరియు అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే 'నంబర్ వన్'గా తీర్చిదిద్దడమే తమ అంతిమ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ ప్రభుత్వంపై కుట్రలు చేసే వారికి కాలం చెల్లిందని, రాబోయే రోజుల్లో తమ అభివృద్ధి కార్యక్రమాలే విపక్షాలకు సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సభలో ఆయన చేసిన ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఖమ్మం జిల్లా రాజకీయ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ఇక్కడి ప్రజలు ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య పక్షపాతులని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే సామాన్యుడి ఆత్మగౌరవమని, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరేలా తమ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. విపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు, నిరుద్యోగులకు మరియు మహిళలకు పెద్దపీట వేస్తామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సభ ద్వారా ఆయన అటు పాలనపై పట్టును, ఇటు రాజకీయ వ్యూహ చతురతను మరోసారి చాటుకున్నారు.

# మునిసిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

రోజుల క్రితం రిజర్వేషన్లు ఖరారు చేశామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న శివరాత్రి, ఆ మరుసటి రోజు రంజాన్? పండుగ, తదనంతరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నందున.. వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.. వాటి ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటినుంచే ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్? సర్క్యూట్?ను ఏర్పాటు చేసేందుకు కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15లోగా ఆ కన్సల్టెన్సీ నుంచి నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, టెంపుల్? సర్క్యూట్?ను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్? ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు.
దేవాదాయ, రెవెన్యూ, అటవీ పర్యాటక, పురాతత్వ శాఖలు సంయుక్తంగా సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. మొత్తంగా మార్చి 31 నాటికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారన్నారు. హైదరాబాద్? మెట్రోకు సంబంధించి మొదటి దశ ప్రాజెక్టును ఎల్?అండ్?టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో ఇంతవరకు జరిగిన పురోగతిపై క్యాబినెట్? క్షుణ్ణంగా చర్చించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించిందన్నారు. అలాగే మెట్రో ఫేజ్?-2ఏ లోని నాలుగు కారిడార్లు, ఫేజ్?-2బీలోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్?లో ఉన్నాయన్నారు. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రిమండలి నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.2,787 కోట్ల అంచనా వ్యయమయ్యే భూసేకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని చెప్పారు. దీంతోపాటు 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూకేటాయింపులు చేశామని వెల్లడించారు. నల్లగొండలో స్టేట్? బ్యాంక్? ఆఫ్? ఇండియా నిర్మించే కార్పొరేట్? ఆఫీసుకు, పాలమూరులో కట్టే మరో కార్పొరేట్? ఆఫీసు నిర్మాణానికి సంబంధించి భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు ఒకచోట 20 కుంటలు, మరోచోట 17 కుంటలు ఇచ్చేందుకు గ్రీన్? సిగ్నల్? ఇచ్చామన్నారు. ఇక హైదరాబాద్? సమీపంలోని అబ్దుల్లాపూర్? మండలంలో ఎకో టౌన్? డెవలటచవతీతీచ?పమెంట్? కోసం టీజీఐఐసీకి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపామన్నారు. హైదరాబాద్?లోని పోలీస్? కమాండ్? కంట్రోల్? సెంటర్? నుంచి శిల్పా లేఅవుట్? వరకు సుమారు 9 కిలోమీటర్ల రోడ్డు ప్రాంతంలో కొత్తగా హైలెవల్? బ్రిడ్జి ఏర్పాటుకు క్యాబినెట్? ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్? సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు.

కుంభమేళాను తలపించేలా మేడారం జాతర..
మేడారం దేవాలయ అభివృద్ధికి సుమారు 19 ఎకరాలు కేటాయించామని, మరో 21 ఎకరాలను సేకరించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో మేడారాన్ని తిరుపతి, కుంభమేళాను తలపించేలా చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా కాలేజీలో 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీలో మరో 28 కొత్త పోస్టుల మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్? పోస్టుకు కూడా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మట్టిరోడ్లు కనిపించవన్నారు. హ్యామ్? రోడ్లకు సంబంధించి దాదాపు 6వేల కిలోమీటర్ల పనులను వేగవంతం చేయాలని, ఆర్?అండ్?బీ ద్వారా త్వరగా పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కొత్తగా పొట్లాపూర్? లిఫ్ట్ ఇరిగేషన్? ప్రాజెక్టుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపడంతోపాటు 7500 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.143 కోట్ల అంచనా వ్యయంతో దీనిని నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. అలాగే జంపన్నవాగులో నిరంతరం నీరు ప్రవహించేలా రామప్ప చెరువు నుంచి పైప్?లైన్? వేస్తామని సీఎం ప్రకటించం సంతోషకరమన్నారు.

హైదరాబాద్? అవతల తొలిసారిగా క్యాబినెట్? భేటీ

నేడు ఉదయం గద్దెల ప్రాంగణం ప్రారంభం

కుటుంబ సమేతంగా వనదేవతలకు మొక్కులు చెల్లించుకోనున్న రేవంత్?

మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో నిర్వహించారు. ఈ భేటీ కోసం హరిత హోటల్?లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనిఫ్షచవతీతీచ?సరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్?, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్?కుమార్?రెడ్డి, అజారుద్దీన్?, అడ్లూరి లక్ష్మణ్?కుమార్?, వాకిటి శ్రీహరి, వివేక్? ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్?బాబు విదేశీ పర్యటనలో ఉండటంతో, దామోదర రాజనర్సింహ ఇతర కారణాలతో హాజరుకాలేకపోయారు. సీఎం రేవంత్?, మంత్రులు ఆదివారం రాత్రి మేడారం హరిత హోటల్?లోనే బస చేశారు. సోమవారం ఉదయం సీఎం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లిస్తారు. పునర్నిర్మించిన గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు. సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మేడారం రావడం, భక్తుల రాక పెరిగిన నేపథ్యంలో 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులపై బ్రేకింగ్ నిర్ణయం.. తల్లిదండ్రులకు ఊరట

8 శాతం వరకు మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునే వెసలుబాటు ఉంటుంది. అంతకంటే ఎక్కువగా ఫీజులు పెంచాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

విద్యారంగ సమస్యలపై అధ్యయనం కోసం 2024 జూలైలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇప్పటికే పలుమార్లు సమావేశమై ఫీజుల నియంత్రణపై చర్చించింది. అనంతరం తెలంగాణ విద్యా కమిషన్?ను నియమించి, ప్రైవేట్ అన్?ఎయిడెడ్ పాఠశాలల ఫీజులపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ నివేదికలో రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు అనుమతి ఇవ్వాలనే అంశాన్ని ప్రధానంగా ప్రతిపాదించారు.

అయితే ఈ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ద్రవ్యోల్బణం ప్రతి ఏడాది పెరుగుతుండగా, రెండేళ్లకు కేవలం 8 శాతం పెంపు సరిపోదని వారు వాదిస్తున్నారు. ఉపాధ్యాయుల వేతనాలు, భవన అద్దెలు, నిర్వహణ ఖర్చులు ఏటా పెరుగుతున్న నేపథ్యంలో ఫీజుల పెంపు పరిమితిని సడలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై మరోసారి మంత్రివర్గ ఉపసంఘంతో చర్చించేందుకు యాజమాన్యాలు సిద్ధమవుతుండగా, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

అండమాన్? నికోబార్? దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం. మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్?పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్?కు చెందిన రాజారామ్మోహన్? రాయ్?, ఈశ్వరచంద్ర విద్యాసాగర్?, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్? ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్? పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు. రాజకీయ ప్రయోజనాలు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీఎంసీ ప్రభుత్వం చొరుబాటుదారులకు మద్దతు ఇస్తూ దేశ భద్రతను ప్రమాదంలోని నెడుతోందని మోదీ ఆరోపించారు. నకిలీ పత్రాలతో బెంగాల్?లో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను తరిమికొడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్?లో రూ.830 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు ఢిల్లీ, వారాణసీ, చెన్నైలను కోల్?కతాను అనుసంధానం చేసే మూడు అమృత్? భారత్? రైళ్లను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అస్సాంలోని కలియాబోర్?లో మోదీ ప్రసంగిస్తూ అస్సాంలోకి పెద్దఎత్తున వచ్చిన చొరుబాటుదారులకు గత కాంగ్రెస్? ప్రభుత్వం ఇక్కడి భూములను అప్పగించిందని మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారికి దశాబ్దాల తరబడి రాష్ట్రంలో ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. 'చొరుబాటుదారులు జనాభా సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. సంస్కృతిపై దాడి చేస్తున్నారు. యువత ఉద్యోగాలను లాక్కుంటున్నారు. ఇది అస్సాంతో పాటు దేశ భద్రతకు తీవ్రముప్పుగా పరిణమించింది' అని మోదీ పేర్కొన్నారు. చొరుబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బీజేపీ ప్రభుత్వం అస్సాం సంస్కృతిని కాపాడుతోందన్నారు. నాగావ్? జిల్లాలో రూ.6,957 కోట్లతో చేపట్టనున్న కాజీరంగా ఎలివేటెడ్? కారిడార్?కు శంకుస్థాపన చేశారు.

# చరిత్ర లేని వారు దేశభక్తులా..?

### ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం..
### ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది.
### -అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు
### సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి. రాజా











**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)**

ఖమ్మం : చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎసచవతీతీచరచవతీతీచండచవతీతీచచవతీతీచబజిఎనచవతీతీచర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది.లి తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్లు త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు.ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆరచవతీతీచనచవతీతీచస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆరచవతీతీచసచవతీతీచస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్ను ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో, కోలంబియా, క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్, గిరిశర్మ, అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం, రామకృష్ణ పాండా, కె. రామకృష్ణ, కుల్దేవ్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహా, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కో సాబీర్ పాషా, వనజా, నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఎంఎల్సి ఎన్. సత్యం, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు



– 12



### కేసులు నమోదు
### -- తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 18 / అక్షరం న్యూస్ - :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు.



ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాలో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.



## సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పిట్టల రవికుమార్ ముదిరాజ్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 18(అక్షరం న్యూస్)**

ఓదెల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉండగా 17 గ్రామాలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రవికుమార్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా కొమిర గ్రామ సర్పంచ్ గోలి లింగారెడ్డి. కోశాధికారిగా నాంసానిపల్లి సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్. ఉపాధ్యక్షులుగా పోత్కపల్లి సర్పంచ్. అంబాల సారమ్మ తండ సర్పంచ్ గుగులోత్ నిమ్మ నాయక్ కార్యదర్శులు చిన్న కొమురె సర్పంచ్ రంగు మల్లేష్ గౌడ్ అబిడిపల్లి సర్పంచ్ తంగాల నరసింహారెడ్డి
గూడెం సర్పంచ్ చెట్ల రామ్ రమేష్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే విచారమణారావుకు నాతోటి సర్పంచులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తప్పకుండా సర్పంచ్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో వారి సహకారంతో మీ అందరికీ అండదండగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు 17 మంది సర్పంచులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం సభలో ప్లే కార్డు ప్రదర్శన ..

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)**



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం మద్దెలపల్లి లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్లే కార్డులను ప్రదర్శించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని గత అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రులు చుట్టూ పలుమార్లు తిరిగినా కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తో పాటు పలువురు జర్నలిస్టులు ప్లే కార్డులను సీఎం సభలో ప్రదర్శించటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తోపాటు స్టేజి పైన ఉన్న మంత్రులు అందరూ ప్లే కార్డులను గమనించినప్పటికీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రస్తావించకుండా వెళ్లిపోయారు. ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు కల్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కాగజ్ నగర్ రైల్వే స్టేషన్‌లో కేరళ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు.

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా /?కాగజ్ నగర్ /జనవరి 18 /అక్షరం న్యూస్ -**
కాగజ్ నగర్ రైల్వే స్టేషన్?లో ప్రయాణికుల చిరకాల వాంఛ నెరవేరింది. పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ నెంబర్-1లో కేరళ సూపర్ ఫాస్ట్ ఎక్స్?ప్రెస్ తొలిసారిగా ఆగింది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి రైలుకు అధికారికంగా సిగ్నల్ ఇచ్చి ప్రారంభించారు.
?ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, సిర్పూర్ నియోజకవర్గ ప్రజల 30 ఏళ్ల కల నేటితో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. కేరళ ఎక్స్?ప్రెస్?కు ఇక్కడ హాల్టింగ్ కల్పించేలా కృషి చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్?కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాగజ్ నగర్ పరిసర ప్రాంతాల్లో స్థిరపడిన కేరళ సమాజం వారికి, ముఖ్యంగా శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప స్వామి దీక్షాపరులకు మరియు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఈ రైలు సౌకర్యం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రైలు పైలట్లకు, రైల్వే సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి.

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 18 / అక్షరం న్యూస్ -: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.రామవరంలోని సాధన గ్రౌండ్ లో జరుగుతున్న లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్- 3 లో భాగంగా ఆదివారం యంగ్ స్టార్స్ లెవెన్ మరియు టీచర్స్ లెవెన్ మధ్య జరిగిన కప్ క్రికెట్ మ్యాచ్ లో యంగ్ స్టార్స్ క్రీడాకారుడు కమల్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీ ని ప్రదానం చేశారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.40సంవత్సరాల పైబడిన వారి కోసం లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.గత రెండు సీజన్ ల వలె ఈ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.యంగ్ స్టార్స్ జట్టు క్రీడాకారులు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 10ఓవర్లలో 118 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన టీచర్స్ లెవెన్ జట్టు యంగ్ స్టార్స్ జట్టు కట్టుదిట్టమైన బౌలింగ్,ఫీల్డింగ్ చేయడంతో నిర్ణీత 10ఓవర్లలో 83 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ జట్టు 35పరుగుల తేడాతో గెలుపొందారు.
ఈ కార్యక్రమంలో లిరాజు,లింగేష్,రమేష్, దుష్యంత్,రఫీ,శరత్,నున్న శివలి తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,







**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న.. టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)**

పాలేరు: సీఎం రేవంత్ రెడ్డి ని పాలేరు నియోజక వర్గం లో పర్యటన సందర్భం గా మర్యాదపూర్వకం గా కలిసి సన్మానించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . తదనంతరం మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు, రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, రూ. 108.60 కోట్లతో జేఎన్?టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# కన్నాల బుగ్గ రాజేశ్వర స్వామి జాతర ఆదాయ వనరులకు బహిరంగ వేలం

**మంచిర్యాల జిల్లా /?బెల్లంపల్లి /జనవరి 18 /అక్షరం న్యూస్ -**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆదాయ వనరులకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 14 నుండి 16 వరకు జరిగే ఈ జాతరలో దేవస్థాన ప్రాంగణంలోని వివిధ హక్కుల కోసం ఈ నెల 21వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం పాటలు జరుగుతాయని ప్రకటనలో తెలిపారు.
?ఈ వేలంలో ప్రధానంగా టెంకాయల విక్రయం, ప్రసాదాల విక్రయం, తై-బజార్ నిర్వహణ మరియు వాహనాల పార్కింగ్ హక్కులకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగా రూ. 20,000 ధరావత్తు సొమ్మును నగదు రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు. వేలం పాటలో పాల్గొనే వారు తమ పాస్?పోర్ట్ సైజు ఫోటో, చిరునామా ధృవీకరణ పత్రం (ఆధార్ లేదా రేషన్ కార్డ్) మరియు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. వేలం పాట పూర్తయిన వెంటనే అత్యధిక ధర పాడిన వారు 50 శాతం సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని, మిగతా మొత్తానికి రెండు పోస్ట్ డేటెడ్ చెక్కులను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.



## యుగపురుషుడు ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించిన...టీజీ ఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)**
ఇల్లందు,: నియోజకవర్గం లో తెలుగు జాతి ఆత్మగౌరవానికి అగ్ని శిఖరంలా నిలిచిన మహానేత, ప్రజాహితమే పరమార్థంగా జీవించిన ప్రజాయోధుడు, సినీ రంగంలో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించిన నటసార్వభౌముడు, రాజకీయాల్లో ప్రజల స్వరం అయిన యుగపురుషుడు పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా అఖండ నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ..అనంతరం:- ఎన్టీఆర్ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ కంటే బిజెపి ప్రమాదకరం...

**సిపిఐ శతాబ్ది సభలో సీఎం రేవంత్ రెడ్డి.**




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)**
ఖమ్మం : బ్రిటిష్ కంటే బీజేపీ ప్రమాదకరమని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అందరం ఏకమవుదామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఖమ్మం నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) శత జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.100 ఏళ్ల చరిత్ర గలిగిన కాంగ్రెస్,సీపీఐ పోరాటాల వల్లనే అనేక హక్కులు సాధించగలిగామని తెలిపారు.బ్రిటిష్ ఉద్యమంలో రెండు పార్టీల పోరాటాలతోనే స్వతంత్రాన్ని సాధించుకున్నామన్నారు.వచ్చిన స్వాతంత్ర్యంలో ప్రధాన నరేంద్ర మోడీ అనేక విధానాలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి హక్కులను కాల రాస్తున్నారన్నారు.

## 361.55 కోట్ల అభివృద్ధి పనులకు ‘సీఎం రేవంత్’ శ్రీకారం.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరావు లతో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.**

**ఖమ్మం జిల్లా / ఖమ్మం / జనవరి 18 / అక్షరం న్యూస్ -**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏదులాపురంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి 365.55 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కూసుమంచి 100 పడకల ఆసుపత్రి, ఏదులాపురం నర్సింగ్ కళాశాల, మద్దులపల్లి నూతన మార్కెట్ యార్డులను ప్రారంభించి నర్సింగ్ విద్యార్థులతో కలసి ముచ్చటించారు. విద్య, వైద్యం, సాగునీరు ప్రాధాన్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపెందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలను తీర్చాలని కలెక్టర్‌కి వినతి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని సింగరేణి ఆర్అండ్ఆర్ సమస్యలు తీర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతిపత్రం ఇచ్చినట్లు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తెలిపారు. రత్నాపూర్ గ్రామంలో సింగరేణి ఆర్జీ-3 యాజమాన్యం లద్నాపూర్ భూనిర్వాసితుల కోసం నూతన ఆర్అండ్ఆర్ ప్లాట్లను ఏర్పాటు చేసిందని. సుమారు 650 ప్లాట్లు నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన లద్నాపూర్ ఆర్అండ్అర్ సైట్, పాత ఆర్అండ్అర్ సైట్, రాంనగర్, సి-2 క్వార్టర్స్, రామగిరిఖిల్లా నుంచి వచ్చే వరదనీరు మొత్తం నూతన ఆర్అండ్ఆర్ సైట్లోకి చేరుతుందని, గత వర్షాకాలంలో ఈ ఆర్అండ్అర్ సైట్ మొత్తం మునిగిపోయిందని, ఈ భారీ వరదనీరు/ మురికినీరు బయటికి వెళ్లడానికి నూతన ఆర్అండ్ఆర్ సైట్ నుండి కొత్తకుంట నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు రైతుల పొలాలను సింగరేణి యాజమాన్యం కొనుగోలు చేసిందని, ఈ కొనుగోలు చేసిన భూమిలో మట్టి కాలువ తవ్వించి వదిలివేసారు.



దీంతో ఈ వరదనీరంతా ప్రభుత్వ పాఠశాల ప్రక్క నుండి, పాఠశాల లోపలి నుంచి పారుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రక్కనే మట్టి కాలువ ఉండడంతో ప్రహరీ గోడ లేకపోడంతో ఎప్పుడైనా విద్యార్థులకు ప్రాణహని జరిగే అవకాశం ఉందని, ఈ వరదనీరు పాఠశాల ప్రక్కనే ఉన్న కల్వర్టును సగం కూల్చివేసింది. ఎప్పుడైనా ఈ కల్వర్టు కూలిపోయే ప్రమాదం ఉందని, కల్వర్టు కూలిపోతే రత్నాపూర్ కు రహదారి బంద్ అవుతుందని, నూతన ఆర్అండ్ఆర్ కాలనీ నుండి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు తవ్విన మట్టి కాలువను డ్రైనేజీ గా నిర్మించాలని, పాఠశాల ఆవరణలో డ్రైనేజీ నిర్మించి పైన కప్పు వేయాలని,

పాఠశాల విద్యార్థులకు ప్రాణహని జరుగకుండా ప్రహరీ గోడ నిర్మించాలని, వరదనీరుతో సగం కూలిన కల్వర్టును తొలగించి బ్రిడ్జి నిర్మించాలని, ఈ బ్రిడ్జి ప్రాంతం నుంచి బొక్కల వాగులో కలిసే రత్నాపూర్ వాగు వరకు శాశ్వత మురికి కాలువ నిర్మించాలని, డ్రైన్ ప్రక్క నుంచి రత్నాపూర్ కు ఆర్అండ్ఆర్ సైట్ కు సిసి రోడ్డు నిర్మించాలని, మట్టి కాలువ తవ్వడంతో వరదనీరు రైతుల పోలాలోకి పోయి కోతకు గురికావడం జరిగిందని, వీటిని పునరుద్దరించాలని తెలిపారు.

# గౌడ్స్ కి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మా మద్దతు

- ముున్సిపల్ ఎన్నికల్లో గౌడలకు 4 సీట్లు కేటాయించాలి
- పెద్దపల్లి గౌడ జేఏసీ డిమాండ్




పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 18 అక్షరం న్యూస్;

గౌడ సామాజిక వర్గానికి మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగా ప్రాధాన్యత కల్పించే పార్టీకే మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్,పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్,పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి సుమారు 10 వేలకు పైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఐతే రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని మండిపడ్డారు. జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని, ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలను వారు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో,ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించుకున్న చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ,రాజకీయ పార్టీలు తమ సామజిక వర్గం పై చిన్నచూపును వీడాలని కోరారు. ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే, రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను మరియు తమ సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్,అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఒక మాట... గెలిచిన తర్వాత ఒక మాట

- వారికి తెలిసిన బాటే...
- అవినీతి కౌన్సిలర్లకు మళ్లీ పట్టం కట్టేనా...!
- నూతన నాయకులకు అవకాశం కలిగేనా... !
- ప్రభుత్వం మారిన అవినీతి మారుతుందా...!




రాజన్న సిరిసిల్ల, జనవరి 18 (అక్షరం న్యూస్):

అభివృద్ధి పేరుతో ప్రజలను దోచుకోవాలని చూసే అవినీతి నాయకులకు, ప్రజలను మభ్యపెట్టి డబ్బులు దండుకుని మభ్యపెట్టే నాయకులకు ఎంతో ఆశ కలిగించే మున్సిపల్ ఎన్ని”కల” వచ్చేసింది.. నూతన ఉత్సాహంతో కొత్తగా అవకాశం ఇవ్వాలని ఎదురు చూస్తున్న నాయకులకు పండగ రానే వచ్చింది... కానీ ప్రజలకు మాత్రం ఎవరిని ఎన్నుకోవాలో.. ఎవరు గెలిచిన తర్వాత మనకు సాయం చేస్తారో లేదో..అర్థం కానీ ప్రశ్న...అసలు “నిస్వార్థ సేవకుడు” ఎవరు అనే ప్రశ్న ప్రజల మదిలో నాటుకున్న మాట..ఎన్నికలలో ఒక మాట... గెలిచిన తర్వాత ఒక మాట...వారికి తెలిసిన బాటే ... ప్రభుత్వం మారిన అవినీతి మారుతుందా అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. గత ఎన్నికలలో గెలుపు సాధించిన కౌన్సిలర్లు చేసిన అవినీతి గుర్తు చేసుకుంటే ఒక్కొక్కరి రోదనలు ఇంకా వినిపిస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నుకున్న కౌన్సిలర్లు తమ ఇష్టారాజ్యంగా అమాయక, నిరుపేద ప్రజల వద్ద వివిధ పథకాలను అడ్డం పెట్టుకుని డబ్బులు దండిగా దండుకున్నారని ప్రజలందరికీ తెలుసు... గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ పథకం, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాలు పేద ప్రజల చేతికి అందాలంటే గత కౌన్సిలర్ల అవినీతి చాటున ఇబ్బందులు తప్పలేదు..అనేది నిజం..ఈ పథకాలను అడ్డం పెట్టుకొని కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు అవినీతికి పాల్పడ్డ వారిపై గత ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదు... ప్రజలైన ఈసారి వారిని గుర్తించి తగిన గుణపాఠం చెబుతారో.. లేక ఆర్థిక లబ్ధికి లొంగుతారో వేచి చూడాలి... భూ కబ్జాలు.. అవినీతి వ్యాపారాలు చేసుకుంటూ.. నాయకులు పాలకులు బాగానే పబ్బం గడుపుతూ కాలం గడిపారు. ఇప్పటికైనా ప్రజలను, తమను నమ్మిన ఓటర్లను, మోసం చేయకుండా నీతి నియమాలు, ధర్మత సిద్ధాంతాలు పాటించి తమ వార్డులను అభివృద్ధి చేసుకుంటూ సుపరిపాలన సాగించి అందరి మన్నలను పొందాలని ప్రతివార్డు ప్రజలు కోరుకుంటున్నారు. రోజులు మారాయి.. అవినీతి చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తూ ఉంటే ఎవరు చూస్తూ ఉండలేరు... వారిని నిలదీసే హక్కులను కలిగిన ప్రజలు, వార్డులో ఒక్కరైనా ప్రశ్నించే వరకు తెచ్చుకోకూడదని ప్రజలు అనుకుంటున్నారు.. రాష్ట్రంలో యువ నాయకునిగా పేరుగాంచిన కేటీఆర్ కు సిరిసిల్లలో అవినీతి మచ్చ తీసుకువచ్చిన కౌన్సిలర్లకు ప్రజలు చెక్ పెడతారో లేదో వేచి చూడాల్సిందే...!

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 18(అక్షరం న్యూస్))

గంగారం మండల కేంద్రానికి చెందిన మేడ స్రవంతి రాకేష్ కు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా వారికి మంత్రి ఎతీ దనసరి అనసూయ సీతక్క చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇవ్వగా ఆ చెక్కును ఈ రోజు ఈ రోజు అందివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బూర్కా యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు చింత రవి, బూర్కా శ్రీరాములు, కారం రాజు, మింథిని వెంకన్న, వాసం శ్రీను, ఈక మహేందర్, మేడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత ఫౌండేషన్ కోర్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

- 100 మందికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో శిక్షణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 17 అక్షరం న్యూస్;

తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ స్టేట్ స్టడీ సర్కిల్ -- కరీంనగర్ బ్రాంచ్ లో 2025--26 విద్యా సంవత్సరానికి గాను ఐదు నెలల ఫౌండేషన్ కోర్స్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ తెలిపారు.

ఈ కోర్స్ ద్వారా స్టేట్, సెంట్రల్ సర్వీసెస్, అలాగే బ్యాంకింగ్, రైల్వే (==దీ), స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (రూజ) ఉద్యోగాలకు ఉపయోగపడే విధంగా శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రస్తుత కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన అర్హత గల ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ యువతి, యువకులు ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండి, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉండాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో?? ష్ట్రజూ:7/ంర్బ.ఎఎఎఅతీఎశ్రీవ.ఏశీ.అఅ/వెబ్‌సైట్ ద్వారా జనవరి 30, 2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్లై చేసుకునే సమయంలో ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, డిగ్రీ ప్రొవిజనల్/మార్కుల మెమో, తాజా కులం--ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.వచ్చిన దరఖాస్తులలో నుండి ప్రవేశ పరీక్ష ద్వారా 100 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం ఎస్సి -- 75%, ఎస్టి -- 10%, బీసీ -- 15% సీట్లు కేటాయిస్తారని, అదనంగా మహిళలకు 33.33%, దివ్యాంగులకు 5% సీట్లు ఉంటాయని వివరించారు.ఇతర వివరాలకు 040-23546552, 8121626423, 9885218053 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ కు వాణి విద్యార్థిని వి జస్వి ఎంపిక

- అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ దాసరి మనోహర్ రెడ్డి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:

కామారెడ్డి జిల్లాలోని విద్యా నికేతన్ హైస్కూల్లో జరిగిన రబీవీపీ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్లో వాణి విద్యార్థిని వి.జస్వి దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ (సౌతేర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్) కు ఎంపికైంది. వినికిడి లోపం ఉన్నవారి కోసం ఆమె రూపొందించిన తక్కువ ఖర్చుతో కూడిన వినికిడి యంత్రం ( లో కాస్ట్ హియరింగ్ ఎయిడ్) ప్రాజెక్ట్, న్యాయ నిర్ణేతలతో పాటు ముఖ్య అతిథి సి.హెచ్. అంజిరెడ్డి ఎం ఎల్ సి ని ఎంతగానో ఆకట్టుకుంది. జనవరి 19, 2026 న హైదరాబాద్లో జరగనున్న దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ (సౌతేర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్) కు ఆమె ఎంపికైంది.ఆమెలోని సృజనాత్మక ఆలోచనలు, సామాజిక బాధ్యత మరియు శాస్త్రీయ దృక్పథానికి ఈ ఘనత ఒక నిదర్శనం. మా సైన్స్ ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహంతో ఆమె ఈ విజయాన్ని అందుకుంది అని ప్రధానోపాధ్యాయులు వై .ప్రియదర్శిని తెలియచేసారు. తదుపరి స్థాయిలో కూడా ఆమె గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పాఠశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి , చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జస్విని అభినందించారు.

# పూదరి మహేందర్‌కి కాంగ్రెస్ టికెట్ ఖరారు

- ప్రకటించిన ఎమ్మెల్యే విజయరమణరావు



పెద్దపల్లి, జనవరి13 అక్షరం న్యూస్;

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని, 11వ వార్డు నుంచి పూదరి మహేందర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల బరిలో నిలుస్తారని, అతడిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఎమ్మెల్యే వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళకు రిజర్వ్ ఐతే పూదరి మహేందర్ భార్య నిలబడుతారంటూ పూదరి మహేందర్ ఫ్యామిలీకి టిక్కెట్ ఖరారు చేశారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూగిళ్ల మల్లయ్య, బండారి రాంమూర్తి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది





- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్
- టీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ..

కరీంనగర్/హుజురాబాద్ /జనవరి 18/అక్షరం న్యూస్:

ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి కార్మికునికి,ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజూరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2026 కు సంబంధించిన నూతన డైరీని విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తాను కట్టుబడి ఉన్నానని,దాంతో పాటు కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరికి అందేలా తాను చూసుకుంటానని ఆ బాధ్యత నాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ రిటైర్డ్ సంఘం ముఖ్య సలహాదారులు రవీందర్ రావు, పేరాల లక్ష్మణరావు ముఖ్య సలహాదారు ఎం రాజమౌళి మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శిలు బొంగుని రాజమౌళి పిఎస్ రెడ్డి బత్తిని సంజీవ్ కొంపల్లి వెంకటరెడ్డి మేకల మల్లారెడ్డి గోలి ఉపేందర్ బి మొగిలి జి. సదానందం వేముల దేవేందర్ రెడ్డి కంకల కొమురయ్య తిరుమని కనకయ్య, మండ కనకయ్య, చక్రపాణి, తదితర కార్మిక, విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి సమావేశం లో సర్వీసులో ఉండి విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశానికి విచ్చేసిన ఠాకూర్ శివ దయాల్సింగు జిల్లా ఇన్చార్జ్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ పాల్గొన్నారు.



## ముున్సిపల్ ఎన్నికల్లో గౌడులకు సముచిత స్థానం కల్పించాలి

- పెద్దపల్లి గౌడ జేఏసీ నాయకుల డిమాండ్

పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గౌడ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు బాలసాని వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, పడాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో తమ సామాజిక వర్గానికి 5 వేల నుండి 10 వేల వరకు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా, జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని, ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డులలో కనీసం 3 నుండి 4 వార్డులను గౌడ సామాజిక




వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో గౌడుల ఐక్యత, సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితులు పాల్గొన్నారు

## పన్నూర్ ప్రజల ఆరోగ్యం ముఖ్యం


# సోలార్ ప్లాంట్ పనులు నిలిపివేయండి

- ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ భవనాలకు కేటాయించాలి
- ఆర్జీ 3 జిఎంకు వినతి పత్రం అందజేసిన పన్నూరు సర్పంచ్ చిందం మహేష్

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సింగరేణి సంస్థ చేపడుతున్న సోలార్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేయాలని పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ ?రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 420 ఎకరాల భూమిని గతంలో సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్నదని, ప్రస్తుతం ఆ భూముల్లో సోలార్ ప్లాంట్ పనులు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఫిల్టర్ బెడ్, కోదండ రామాలయం వెనుక భాగం, శ్రీలంక క్వాటర్స్ ప్రాంగణంలోని భూముల్లో చెట్లను నరికి సోలార్ పనులు నిర్వహించడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ఓపెన్ కాస్ట్ మైనింగ్ కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, దీనికి తోడు సోలార్ ప్లాంట్



ఏర్పాటుతో రేడియేషన్ ప్రమాదం గ్రామ ప్రజలకు, శ్రీలంక క్వాటర్స్‌లో నివసిస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలకు, పశువులకు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, గ్రామంలో భవిష్యత్ అభివృద్ధి పనులకు భూమి లేనందున, ఆ స్థలంలో ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం మరియు ఇతర ప్రజాప్రయోజన నిర్మాణాలకు ఉపయోగించుకునేలా అనుమతి కల్పించాలని కోరారు.కావున, ప్రజల ఆరోగ్యం, భద్రత, గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం జరుగుతున్న సోలార్ పనులను వెంటనే నిలిపివేయాలని జనరల్ మేనేజర్ ని వారు విజ్ఞప్తి చేశారు.

## స్వర్గీయ ఎన్టీరామారావు 30వ వర్ధంతి..

- కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వాలి... నివాళి అర్పించిన అభిమానులు..



పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణంలోని, ప్రగతి నగర్ అయ్యప్ప టెంపుల్ దగ్గర, ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాలు, వేసి నివాళులు అర్పించిన అభిమానులు,.. ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీఆర్, బడుగు బలహీన వర్గాల నాయకుడుగా, నిరుపేద గుండెల్లో దేవుడిగా, ఆనాడు పేద ప్రజల కోసం, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రూపాయికి, కిలో బియ్యం, జనతా వస్త్రాలు, నిరుపేదలకు ఇండ్లు, బీసీలకు, 33/- శాతం రిజర్వేషన్లు, ఆడబిడ్డలకు, ఆస్తిలో హక్కు సినీ రంగంలో, పౌరాణిక, జానపద, సాంఘిక, రాజకీయ, చిత్రాల్లో నటించి, శ్రీరాముడుగా, శ్రీకృష్ణుడుగా, దుర్యోధనుడుగా, కర్ణుడుగా, నటించి ప్రజల గుండెల్లో, దేవుడిగా నిలిచినా ఘనత ఎన్టీ రామారావు దక్కింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్, కనగర్తి సర్పంచ్, ఎడవల్లి శంకర్, తూముల శ్రీనివాస్, గోపి, శ్రీపతి ప్రభాకర్, బూత్ కురి నర్సింగు, మహమ్మద్ సలీం, ఆసిఫ్, కలువల శంకర్, పాల గోపాల్, దేవరకొండ రాజు, నక్క సంతోష్, ముక్కెర రాజేశం, తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య




పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య వెల్లడించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని, పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లోని అన్ని కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు బీఎస్పీ అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను వంచించాయని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ బీసీలను దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈ అగ్రకుల పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని రాజనర్సయ్య పేర్కొన్నారు. సామాజిక న్యాయం బీఎస్పీతోనే సాధ్యమని,ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పేగ నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ జింక ఉదయ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోంకురి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద, సీనియర్ నాయకురాలు కడావేర్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలను ప్రోత్సహిస్తున్న మాజీ కౌన్సిలర్ కొలిపాక సంధ్య చిరంజీవి

- పెద్దమ్మనగర్ క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ లు అందజేత

పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్

క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తమ వార్డులో క్రిడా కారులకు క్రికెట్ కిట్ బ్యాట్ లు అందించారు పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ కొలిపాక సంధ్య చిరంజీవి. పెద్దపల్లి పట్టణం లోని 17 వ వార్డులో యువతకు మాజీ కౌన్సిలర్ క్రికెట్ కిట్ బ్యాట్ అందచేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ యువత క్రీడలలో రణించాలని వారిలో దాగి ఉన్న స్పూరి క్రీడా నైపుణ్యం వెలికితీయాలని అని తెలిపారు. తమ వార్డులో టోర్నమెంట్ లో ఆడే విదంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు ఈ విధంగా 17 వ వార్డు యువత మాట్లాడుతూ అడిగిన వెంటనే తమకు క్రికెట్ కిట్ అందించి మమ్మలిని ప్రోత్సహం తెలుపుతున్న మాజీ తాజా కౌన్సిలర్ కి ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా క్రీడాకారులకు పది వేల బ్యాట్స్ గల క్రికెట్ కిట్ పెద్దమ్మనగర్ యువతకు ఆదివారం రోజున అందించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్ కొలిపాక సతీష్, మొండయ్య, పోలుదాసరి ప్రభాకర్, చీకట్ల భీమరాజు, భూతాగడ్డ రాజు, చిట్టవేణి రాజు, బొజ్జ కుమార్, పెద్దమ్మనగర్ యువత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

ఖమ్మం : అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులూ ఆత్మీయ ఆతిథ్యరౌ సంప్రదాయ పరిమళరౌ ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.



### సీఎం ఫిదా

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. "భోజనం అదిరిందౌ ఆతిథ్యం మెరిసింది" అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసౌనోరూరించే రొయ్యల ఇగురౌచేపల కూరౌ అదిరిపోయే మటన్ ఫ్రైౌప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.

### వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి

ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.

### మాంసాహారం... శాఖాహారం రెండూ విశేషమే

మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్--కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### శాలువా సత్కారం...హస్తకళా బహుమతి

భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

## పాముకు కోరల్లో విషం..

# విపక్షానికి ఒంటి నిండా విషమే..





- మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి : మంత్రి పొంగులేటి
- 69 శాతం పంచాయతీల స్ఫూర్తితో పట్టణాల్లోనూ పాగా వేద్దాం..
- పేదవాడి పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం.. విపక్షాల కారుకూతలు నమ్మొద్దు...
- మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు 'సీఎం రేవంత్ల శ్రీకారం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

ఖమ్మం : "పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.

### ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది..

అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలి. ఉమ్మడి జిల్లాలోని



ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### వృథా జలాలకు అడ్డుకట్ట.. సాగుకు భరోసా..

?జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

### కార్యకర్తలే నా బలం..

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.







## ఎక్కిరాల అంజిని పరామర్శించి..నూతనకల్ సర్పంచ్, ఉప సర్పంచ్.. అనిల్

- ఆర్థిక సహాయం అందించి ..అండగా ఉంటా..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల నూతనకల్ గ్రామం నుంచి సంక్రాంతి పండుగ రోజున ఆంధ్రప్రదేశ్ తిరుగూరు వెళుతున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎక్కిరాల అంజి ని తెలిసిన వెంటనే జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి సర్పంచ్ తేలపుట శ్రీదేవి, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు వారు పరామర్శించారు. అనంతరం స్పందించి తక్షణమే 10000 హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్న అంజయ్య కి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ నందు బిల్లు విషయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ద్వారా మాట్లాడే చేస్తారని చెప్పడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు గురై కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## వెంకట్రామయ్యకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 18(అక్షరం న్యూస్)

ఏన్కూరు మండలం తిమ్మారావుపే గ్రామంలో కాట్రాల వెంకట్రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వెంకట్రామయ్య దశదిన కార్యక్రమం తిమ్మారావుపేట గ్రామం వారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ

మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై వెంకట్రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్,నరేష్ తదితరులు ఉన్నారు.

## 24వ వార్డు కౌన్సిలర్ రేసులో అరికిల్ల స్రవంతి

- తెలంగాణ జనసమితి పార్టీ (టీజేఎస్) అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి అరికిల్ల స్రవంతి.
- ఒక్క అవకాశం ఇవ్వండి -- అభివృద్ధి చేసి చూపిస్తా
- రాజకీయాల కోసం కాదౌ ప్రజా సేవ కోసమే నా పోటీ
- నాయకురాలిగా కాదౌ మీ సేవకురాలిగా పని చేస్తా
- మీ ఆడబిడ్డగా ఆదరించండి -- మీ ఇంటి ఆడపడుచుగా అండగా ఉంటా



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 18/అక్షర న్యూస్ :

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డు నుంచి తెలంగాణ జనసమితి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని పార్టీ రాష్ట్ర నాయకురాలు అరికిల్ల స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే, 24వ వార్డు రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. కుల, మతాలకు అతీతంగా మహిళా అభ్యర్థిగా బరిలో నిలిచి, ప్రజల విశ్వాసంతో గెలిస్తే నిస్వార్థంగా ప్రజా సేవ చేయడమే నా లక్ష్యమని స్పష్టం చేశారు. 24వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, మహిళలు--యువత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా విజయం సాధించి, నాయకురాలిగా కాదు -- సేవకురాలిగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. పైసల ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా, నిజాయితీగా, పారదర్శకంగా ప్రజా సేవ చేయడానికే పూర్తి సమయం కేటాయిస్తానని ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి పేర్కొన్నారు.

# తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

- లీడ్ క్యాప్ ను పునఃరుద్ధరించి భూముల పరిరక్షణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి 12వేల కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలి .
- రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి,
- జనరల్ సెక్రటరీ మొలుగు రాజు




కరీంనగర్/జమ్మికుంట/జనవరి 18/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలో తెలంగాణ లీడ్ ఆర్టిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ సభల సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, జనరల్ సెక్రటరీ మొలుగు రాజు, మాట్లాడుతూ లీడ్యా క్యాప్ ను పునరుద్ధరించి భూములను రక్షణ కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్లో 12 వేల కోట్లు కేటాయించాలని, కో-ఆపరేటివ్ సొసైటీ కి చైర్మన్ డైరెక్టర్లను నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సభలో ప్రభుత్వానికి పలు డిమాండ్లను సూచించారు.

**డిమాండ్స్:-**

1. జమ్మికుంటలోని 25 ఎకరాల లో లేదర్ ఇండస్ట్రీని ప్రారంభించి మాస్టర్స్ , ఆర్టిజన్స్ కి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

2. లీడ్ క్యాప్ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలి. 3. గచ్చిబౌలి లోని 43 ఎకరాల లో 18 ఆగస్టు 2025 నాడు గవర్నమెంట్ జీవో ఐ ఓ సి ఎల్ లిపెట్రోల్ బంక్ లకు లీజులి 3.21 ఎకరాలను 33 సంవత్సరాల లీజుకు ఇస్తున్నామని జీవో ఇచ్చినారు. దీని వలన మాదిగల కు అన్యాయం జరుగుతుంది. కాబట్టి జీవో ఆర్టీ నంబర్ 137 ని వెంటనే రద్దు చేసి లియునిట్ మాల్లి 50 అంతస్తులలోఅబశ్రీశ్రీ మా 50 శాతం వాటా కేటాయించాలనీ కోరుతున్నాం.

3. లీడ్ క్యాప్ ప్రస్తుత టీజీ ఎల్ ఐ పి సి ని కార్పొరేషన్ గా పునరుద్ధరించి చైర్మన్, డైరెక్టర్లను నియమించాలి.

4. కార్పొరేషన్ కు 12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి.

5. మా మాదిగలకు కేటాయించిన లీడ్ క్యాప్ భూములలో మాదిగల అభివృద్ధి కోసం పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆర్థిక అభివృద్ధి కోసం వెంటనే తెలంగాణ లో రెండు మెగా పార్కులను ప్రారంభించి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ కి, ఆర్టిజన్స్ కు నిరుద్యోగ మాదిగ యువతీ, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేట్ క్యాప్ భూముల కబ్జా లకు గురికాకుండా హైడ్రా తరహా చట్టం తీసుకురావాలనిఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. ఆరేపల్లి రాజేందర్ , డాక్టర్ రాజమౌళి సివిల్ సర్జన్, రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి,తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ.మొలుగు రాజు జనరల్ సెక్రటరీ వైస్ ప్రెసిడెంట్స్ , హమీల్పూర్ రవీందర్, చిట్యాల మొగిలి, జన్నె కొండయ్య,ట్రెజరర్ బెజ్జంకి రాంబాబుజాయింట్ సెక్రటరీలు ఓం ప్రకాష్, మడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్,అబశ్రీశ్రీ దేవర నోమ రాజు. గంగారం శ్యామ్, మిక్కీ టీం అధ్యక్షులు రాజ్ కుమార్ , ఉపాధ్యక్షులు సత్తేంద్ర సెక్రటరీ ప్రవీణ్ జమ్మికుంట మలుపు చర్మకారుల సొసైటీ అధ్యక్షులు రామంచ రాజారాం కరీంనగర్, కలవల శంకర్ మందమర్రి, కుమారస్వామి స్టేషన్ ఘన్పూర్, సైదులు, రమేష్ నల్గొండ జిల్లాల నుండి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ అండ్ ఆర్టిజన్స్ సరోజన, శారదా, విజయ, 300 మందికి పైగా మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ సైనికులంతా పార్టీ గెలుపుకు కృషి చేయాలి

- రెండేళ్లలో ఇక్కడ జరిగింది కూల్చివేతలే
- కాంగ్రెస్ మ్మెసపూరిత పాలనను ప్రజలకు వివరించాలి
- అందరం కలసికట్టుగా సత్తాచాటుదాం...

ఎన్నికల సమరశంకం పూరించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పీఠంపై మరో మారు గులాబీ జెండా ఎగురవెద్దాం... ఈ హ్యాట్రిక్ విజయాన్ని బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామన్నకు గిఫ్ట్ గా ఇద్దామని రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. అదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో రామగుండం బీ.ఆర్.ఎస్ పార్టీ కార్పోరేషన్ ఎన్నికల సన్నాహాక సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు టిబిజికె ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి నాయకులు కౌశిక హరి మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ...రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లోబీ.ఆర్.ఎస్ శ్రేణులంతా సైనికుల వలే పనిచేయాలని,మన లక్ష్యం మేయర్ పీఠం అన్నారు. ప్రతి డివిజన్ లో బీ.ఆర్.ఎస్ గెలుపు కోసం శ్రేణులు పని చేయాలన్నారు. 2 సంవత్సరాలుగా రామగుండం లో రాక్షస పాలన సాగుతుందని అభివృద్ధి సాకుతో కమీషన్లు కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డు పడవేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గపు పాలనకు ప్రజల్లోకి తీసుకువేళ్లాలని సూచించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు బీ ఆర్ ఎస్ కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించాలనీ అన్నారు. కాంగ్రెస్ రెండేండ్లలో చేసింది ఏమి లేదని బీ ఆర్ ఎస్ తలపెట్టిన పనులకు కొబ్బరికాయలు కొడుతూ ప్రచారాలు చేసుకుంటున్నారని అన్నారు. రామగుండం రాక్షస పాలన, కూల్చివేతల పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మ్మెసాలను బీ ఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బారీ మెజారిటీతో బీ ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలనీ కోరారు. కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ల కార్పోరేటర్ల అభ్యర్థుల ఎంపిక సర్వే సమన్వయ కమిటీలు నివేదిక అధారంగా టికేట్లు నిర్ణయించండం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సత్తా ఎంటో చూపుదామని ఎన్నికలసమరశంకం పూరించామని అన్నారు.ఈ సమావేశం లోటిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి బీ.ఆర్.ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు నడిపెల్లి అభిషేక్ రావు పి.టి స్వామి అముల నారాయణ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి కుమ్మరి శ్రీనివాస్ పాముకుంట్ల భాస్కర్ పెంట రాజేష్ బోడ్డుపల్లి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజిని గాధం విజయ మేతుకు దేవరాజ్ వడ్డేపల్లి శంకర్ బోడ్డు రవీందర్ తోట వేణు కాల్వ శ్రీనివాస్ నూతి తిరుపతి బుర్ర శంకర్ జక్కుల తిరుపతి మేడి సదానందం నూతి తిరుపతి దొమ్మేటి వాసు ముద్దసాని సంధ్యా రెడ్డి బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ తదితరులు పాల్గొన్నారు



## ఎన్‌టీపీసీ టౌన్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎన్‌టీపీసీ 11 జట్టు ఘన విజయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్‌టీపీసీ టౌన్ జడ్పీ మైదానంలో నిర్వహించిన రెండు రోజుల క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. వంశీ యువసేన ఎన్‌టీపీసీ నాయకులు ఎండీ జావీద్ ఆధ్వర్యంలో, ఎన్‌టీపీసీ 11 జట్టు సంఘం నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.క్రీడాభిమానుల హర్షధ్వానాల మధ్య జరిగిన తుది మ్యాచ్‌లో ఎన్‌టీపీసీ 11 జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. రాహుల్ 11 జట్టు ద్వితీయ స్థానంతో రన్నర్‌గా నిలిచి మంచి పోటీని అందించింది.ఈ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ ఏఎస్సై తిరుపతి, భవాని యువజన సంఘం సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతగా నిలిచిన ఎన్‌టీపీసీ 11 జట్టుకు విజేత కప్, రన్నర్‌గా నిలిచిన రాహుల్ 11 జట్టుకు ద్వితీయ బహుమతి కప్ అందజేశారు.టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా షఫీ, ఉత్తమ బౌలర్‌గా రాహుల్ ఎంపికై ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూమల్ల చందర్, పసుల ప్రకాష్, ఎండీ ముజైద్, కృష్ణారెడ్డి, తాని శ్రావణ్, ఆనంద్, మహబూబ్, పప్పీ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపుతాయని అతిథులు అభిప్రాయపడ్డారు.

## తల్లాడ లో ఎన్టీఆర్ వర్ధంతి కి ఘన నివాళి నిర్వహించిన..తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు టీడీపి నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ పట్టణ నందు టీడీపీ దిమ్మె వద్ద ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు చిత్రపటానికిపూలమాలవేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.తల్లాడ సర్పంచ్ పెరిక.నాగేశ్వరావు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,కూచిపూడి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు.తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లల్లో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండటం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం లో తల్లాడ సర్పంచ్ పెరిక.నాగేశ్వరావు, టీడీపీ మండల నాయకులు కొమ్మినేని.రామయ్య, ధూపాటి భద్ర రాజు, కూచిపూడి. వెంకటేశ్వర రావు, రావూరి. రావి ప్రసాద్, నాయకులు గుండ్ల. నాగయ్య, దగ్గుల.శ్రీనివాస రెడ్డి,కొమ్మినేని. రాము, నరసింహారావు, వడ్డే నాగేశ్వరావు, గరిక.వేంకటేశ్వర్లు, చల్లా. నాగయ్య, బిరెడ్డి. మల్లారెడ్డి, కటమనేని.సీతారామయ్య, విలసాగరం. లక్ష్మయ్య (పెద్దబ్బాయి),టీడీపి కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంజినాపురం గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ..

- కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ ఉపసర్పంచ్ కేతినేని చలపతి రావు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/జనవరి 18 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అంజినాపురం

గ్రామం లో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ కేతినేని చలపతి రావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా కేతినేని చలపతి రావు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు అన్న నందమూరి తారక రామారావు అని,ప్రతి పేద వాడికి కిలో 2 రూపాయలకే బియ్యం ఇచ్చిన ముఖ్యమంత్రి ,నిరుపేదలకు అన్నం పెట్టిన అన్న ఎన్టీఆర్ నీ ప్రజలు ఇప్పటికీ దేవుడు లా కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో అనుమోలు.కృష్ణయ్య, సాయి నేని.రామరావు, కెతినేని. వెంకట రామారావు, కిన్నెర. వేంకటేశ్వర రావు, వాసం. సైదులు, ప్రసాద్, భద్రం, చిన్నా రాము, ఎల్లయ్య, వీర రామారావు, వీరయ్య, వెంకన్న, రాము, క్రిష్ణ,వేంకటేశ్వర్లు, గోపి, అఖిల్,కోటయ్య,కృష్ణయ్య, శ్రీను, దత్తు, సతీష్, అనిల్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ 'నగారా' హస్తం జోరు

- పాలేరులో మారుతున్న సమీకరణాలు.. కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస
- మంత్రి పొంగులేటి సమక్షంలో
- చేరిన గుర్రాలపాడు నేత బుర్ర మహేష్





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

?ఖమ్మం : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏదులాపురం మున్సిపాలిటీపై పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ప్రభుత్వ ప్రజారంజక పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కీలక నేతలు హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి.ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఆపరేషన్ ఆకర్ష్.. లక్ష్యం ఏదులాపురమే..రాబోయే ఎన్నికల్లో ఏదులాపురం మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, తీగల శివ, దుంపల నాగరాజు, బొబ్బల రాంబాబు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ సమన్వయ కమిటి నివేదిక అధారంగానే టిక్కెట్లు కేటాయింపు

- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్
- బీ.ఆర్.ఎస్ పార్టీ సర్వే సమన్వయ కమిటిల నియమాకం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులకు బీ.ఆర్.ఎస్ పార్టీ సర్వే సమన్వయ కమిటిల నివేదిక అధారంగానే టిక్కెట్లు కేటాయింపులు జరుగుతాయని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. అదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ జరిగిన రామగుండం బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహాక కమిటి సమావేశం లో ఎన్నికల సర్వే సమన్వకమటి చేరికల కమిటి కో ఆర్డినేటర్లు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు.సమన్వయ కమిటి చేరికల సర్వే కమిటి చేరికల కమిటి ల కో అర్డినేటర్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి, సర్వే కమిటి భాధ్యలుగా మిర్యాల రాజి రెడ్డి గోపు అయులయ్య యాదవ్ మూల విజయ రెడ్డి నడిపెల్లి మురళీధరావు పి టి స్వామి నడిపెల్లి అభిషేక్ రావు చేరికలకమిటి భాధ్యలుగా చిప్ప రాజేశం నూనే కోమురయ్య అయులి శ్రీనివాస్ జిమ్మి బాబులను నియమించారు. ఈ కమిటిలు 60 డివిజన్ ల్లోసర్వే నిర్వహించి ఆయా డివిజన్ లో విజయఅవశాలున్న అభ్యర్థుల నివేదిక పార్టీ అధిష్టానంకు పంపి టిక్కెట్లు కేటాయించండం జరుగుతుందన్నారు.

# గొల్లమందల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి, 25 వేల రూపాయలు

**ఆర్థిక సాయం అందజేసిన. నాయకులు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18/ తల్లాడ (అక్షరం న్యూస్)

గొల్లగూడెం గ్రామం చెందిన ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన స్వర్గీయ గొల్లమందల శ్రీనివాసరావు అలియాస్ సుబ్బు కుటుంబాన్ని శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుండేటి వీరారెడ్డి ఆదేశాలతో దుండేటి వెంకటకృష్ణారెడ్డి కార్యకర్తలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు 25వేల ఆర్థిక సాయాన్ని వెంకటకృష్ణారెడ్డి సుబ్బు సతీమణి దుర్గకు అందజేశారు . ఈ కార్యక్రమంలో బి రెడ్డి ముత్తారెడ్డి , ఐవిఆర్, వార్డు నెంబర్లు మెరుగు రాజేశ్వరి, విసనపల్లి వెంకటేశ్వర్లు, తేలపుట్ట వెంకటి,... పగిడిపల్లి చిన్న వెంకటి, తెల్లూరి బాలకృష్ణ, విసనపల్లి రాంబాబు, విసనపల్లి నాగేశ్వరరావు, పగిడిపల్లి నాగేష్, విసనపల్లి యాకోబు, తేలపుట్ట పాపారావు, కాశి పోగు కృష్ణ, విసనపల్లి వెంకటి, పగిడిపల్లి చిన్న గోపయ్య, గొల్ల మంద ల దేవా తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సుబ్బు లేని లోటు తీర్చలేనిదని.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. భవిష్యత్తులో ఈ కుటుంబానికి మరింత అండగా ఉంటామని వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# నేతకాని వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మద్దతు

- తెలంగాణ వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో సముచిత అవకాశం కల్పించాలి

**దుర్గం నగేష్ డిమాండ్**



జ్యోతి నగర్ ఎన్టీపీసీ, జనవరి 18: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మున్సిపల్ ఎన్నికల్లో నేతకాని వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించే పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నేతకాని జేఏసీ నాయకుడు దుర్గం నగేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో నేతకాని సామాజిక వర్గానికి జనాభా, ఓటు బలం మేరకు కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీలు నేతకాని వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, ఎన్నికల్లో ప్రతినిధిత్వం ఇవ్వడంలో తీవ్ర వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా, కార్పొరేషన్, మున్సిపాలిటీలో నేతకాని వర్గానికి గణనీయమైన ఓటర్లు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకొని, ఎన్నికల అనంతరం పక్కన పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.రాబోయే కార్పొరేషన్/ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ బిజెపి సహా అన్ని రాజకీయ పార్టీలు నేతకాని వర్గానికి సముచిత సంఖ్యలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే నేతకాని వర్గానికి న్యాయం చేస్తూ టికెట్లు కేటాయిస్తుందో, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నేతకాని సంఘాలన్నీ ఏకతాటిపై నిలబడి సంపూర్ణంగా మద్దతు ఇస్తాయని తెలిపారు.గతంలో నేతకాని వర్గాల ఐక్యతతో ఎంపీని, ఎమ్మెల్యేతోపాటు అనేక స్థానాల్లో సర్పంచులను, ఎంపీటీసీలను జడ్పిటిసిలను, గెలిపించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. తమ డిమాండ్లను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో నేతకాని వర్గాల రాజకీయ శక్తి ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# తెలంగాణ మార్బుల్, టైల్స్ పాలిష్ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక




జనగామజిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జనవరి 18:

తెలంగాణ మార్బుల్, టైల్స్ పాలిష్ కార్మిక సంఘం జిల్లా కమిటీని జిల్లా కేం ద్రంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శ సిద్దేశ్, అధ్యక్షుడిగా సిహెచ్.శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఆర్.రాజు ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఆజమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# విశ్రాంత ఎస్సై జయకర్ బాబు మృతి






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు, కార్యాలయ ఇన్చార్జి విశ్రాంత ఎస్సై జయకర్ బాబు(70)శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో గ ం డె పో టు తో మరణించినందున, ఆదివారం ఉదయం విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు లావుడియా రాములు నాయక్ మాజీ ఎమ్మెల్యే వైరా,

ఎస్పీ ప్రతాపరెడ్డి విశ్రాంత అదనపు ఎస్పి, కోశాధికారి కర్నాటి సోమయ్య ఉపాధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, సంజీవరావు మరియు విశ్రాంత పోలీస్ అధికారులు జయకర్ బాబు భౌతిక కాయాన్ని సందర్శించి, పుష్పగుచ్చం ఉంచి సంఘమునకు మరియు ప్రజలకు అయన చేసిన నిస్వార్థ సేవలను గుర్తుచేసుకొని ఘనంగా నివాళులర్పించారు. వారి సంఘం యొక్క పరస్పర సహకార పథకము నుండి నగదుగా 25 వేల రూపాయలు దివంగత జయకర్ బాబు కుటుంబానికి అందజేసి ఆ కుటుంబాన్ని ఓదార్చి తాము ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం కల్పించారు.

# నిరంతరం వైద్య సేవలో బోడేపూడి వైద్య శిబిరం

- వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం
- 127వ నెల 425 మందికి ఉచితంగా వైద్య సేవలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 వైరా (అక్షరం న్యూస్)

వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోడేపూడి వైద్య శిబిరాన్ని 127వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న 425 మంది పేద, మధ్యతరగతి ప్రజలకు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు ఉచితంగావైద్య సేవలు అందించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. బోడేపూడి వైద్య శిబిరంపై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు గత పది సంవత్సరాల క్రితం నుంచి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ఆహార అలవాట్లు, నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. శరీర బరువును నియంత్రించుకోవాలని, చక్కెర, స్వీట్లు, కూల్ డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానేయాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తినాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. శీతాకాలంలో చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా షుగర్ పేషంట్స్ గుండె సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, మాదినేని రజిని, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, తోట నాగేశ్వరరావు, హరి వేంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ, కంభంపాటి సత్యనారాయణ,అబశ్రీశ్రీ ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు పణితి సైదులు ఆధ్వర్యంలో



**సీఎం బహిరంగ సభకు బయలువెళ్లిన కార్యకర్తలు, నాయకులు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ నాయకులు పనితి సైదులు ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వందలాది మంది కార్యకర్తలు నాయకులు ప్రైవేట్ బస్సులు పలు వాహనాలు ద్వారా తరలి వెళ్లారు..

# మండల కేంద్రంలో ఘనంగాఎన్టీఆర్ వర్ధంతి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 18: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి టీడీపి నాయకులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య, జిల్లా నాయకుడు ఎడ్ల మల్లేష్, ఎండి.జహంగీర్, కొంగరి నర్సింగ రావు, ఉమ్మగోని నర్సయ్య, తానాజీ, అంజయ్య, ఉప్పలయ్య . నగేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు


# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఊటుకూరు రంజిత్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18/ వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి





**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు



ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావులతో కలిసి పర్యటించి మద్దులపల్లిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా ప్రజలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్, వైఎస్సార్ పేర్లు శాశ్వతంగా నిలిచి పోతాయని తెలిపారు. గతంలో తెలుగు వారు అంటే మద్రాసీలు అనే పేరు ఉండేదని, తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ వేదిక నుంచి వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. పేదలు కడుపు నిండా అన్నం తినాలని ఉద్దేశ్యంతో ఆ రోజులలో రెండు రూపాయ లకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని, మన రాష్ట్ర ప్రభుత్వం నేడు మూడు కోట్ల 17 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరు పేదలందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని అర్హులు ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై మొదటి సంతకం చేయడమే కాకుండా 1300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దుచేసి, వేలాది మంది రైతులపై ఉన్న కేసులను తొలగించిన మహానుభావుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు 24 గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 52 లక్షల పేదల కుటుంబాలకు, 30 లక్షల పంపు సెట్ లకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని గతంలో వైయస్సార్ 25 లక్షల ఇండ్లు నిర్మిస్తే, గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భద్రాచలంలో శ్రీరామ చంద్రమూర్తి సాక్షిగా ప్రవేశ పెట్టామని అన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. ఏప్రిల్ నెల తర్వాత పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదలకు రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేపట్టామని అన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన మున్నేరు పాలేరు లింకు, ఎడ్యుకేషన్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, హెల్త్ కు సంబంధించి కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా అవసరమైన పరిశ్రమలను కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొని రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లాకు పరిశ్రమల పార్కు ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు నది జలాలు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తున్నాయని, ముల్కనూర్ గ్రామం వద్ద చెక్ డ్యాం నుంచి 9.6 కిలో మీటర్ల గ్రావిటి కాల్వ ద్వారా మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులకు ప్రభుత్వం 162 కోట్లతో చేపట్టామని, ఈ ప్రాజెక్టు ద్వారా 2 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తి, లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు.

గత పాలకుల పాలనలో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి ఒక ఎకరం కూడా భూ సేకరణ చేయలేదని విమర్శించారు. గోదావరి నది జలాల ద్వారా ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేశామని అన్నారు. 4వ పంప్ హౌస్ పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు.

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టిఎంసిల నీటి కేటాయింపు చేయడం జరిగిందని అన్నారు. మున్నేరు పాలేరు నది లింక్ కేనాల్ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 120 కోట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. మున్నేరు పాలేరు లింక్ కాల్వ పనులు సంవత్సరంలోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు.

జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ...

అతి తక్కువఖర్చుతో లక్ష యాభై వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం మున్నేరు పాలేరు లింకు పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పంచాయతీ ఎన్నికలలో ఆమోదం తెలిపిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించాలనేదే తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ఎత్తిపోత్తల పథకం సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిందని, కాల్వల నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కృష్ణ జలాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్ 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం గోదావరి జలాలను వినియోగిస్తామని అన్నారు. మంచినీటికి, సాగునీటికి ఇబ్బందులు పడుతూ కరువుతో తల్లాడిన పాలేరు నియోజకవర్గంలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి పసిడి పంటలు, పామాయిల్ హబ్ గా తీర్చిదిద్దామని అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతులు వాణిజ్య పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అన్ని గిరిజన తండాలకు రహదారులు వేసే అవకాశం, నాలుగు మండలాలకు జాతీయ రహదారులు తీసుకొచ్చే అవకాశం తనకు కలిగిందని తెలిపారు.

రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...

బంగాళాఖాతంలో వృథాగా కలిసే మున్నేరు నది జలాలను 9.6 కిలో మీటర్ల మేర త్రవ్వి గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ లో కలిపేందుకు 162 కోట్లతో చేపట్టిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, దీని ద్వారా నాగార్జున సాగర్ క్రింద ఉన్న లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫలితాలు అద్భుతంగా వచ్చాయని, అదే విధంగా ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీలు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరగబోయే ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పిట్టల రవికుమార్ ముదిరాజ్

ఓదెల/ పెద్దపల్లి జనవరి 18(అక్షరం న్యూస్)

ఓదెల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉండగా 17 గ్రామాలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రవికుమార్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా కొమిర గ్రామ సర్పంచ్ గోలి లింగారెడ్డి. కోశాధికారిగా నాంసానిపల్లి సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్. ఉపాధ్యక్షులుగా పోత్కపల్లి సర్పంచ్. అంబాల సారమ్మ తండ సర్పంచ్ గుగులోత్ నిమ్మ నాయక్ కార్యదర్శులు చిన్న కొమురె సర్పంచ్ రంగు మల్లేష్ గౌడ్ అబిడిపల్లి సర్పంచ్ తంగాల నరసింహారెడ్డి గూడెం సర్పంచ్ చెట్ల రామ్ రమేష్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే విచారమణారావుకు నాతోటి సర్పంచులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తప్పకుండా సర్పంచ్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో వారి సహకారంతో మీ అందరికీ అండదండగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు 17 మంది సర్పంచులు పాల్గొన్నారు



# భట్టిపై అసత్య రాతలు తగవు

- ఏబీఎన్ రాధాకృష్ణకు లోకేష్ యాదవ్ హితవు..
- 40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా?
- బీజేపీని బలపర్చేందుకే మంత్రివర్గంలో చిచ్చుకు యత్నం.
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని
- డాక్టర్ లోకేష్ యాదవ్ డిమాండ్.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఏబీఎన్ రాధాకృష్ణ తన 'కొత్త పలుకు'లో రాసిన రాతలు సత్య దూరంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ అన్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ప్రజా నాయకులపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క, గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని లోకేష్ యాదవ్ గుర్తు చేశారు. "దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న బీజేపీని తెలంగాణలో బలపరచాలనే దురుద్దేశంతోనే ఏబీఎన్ ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నదని అర్థమవుతుందన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి, ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు."గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈ రోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం సరికాదన్నారు.తెలంగాణ సమాజం హర్షించని విధంగా, కేవలం మీ అనుకూల వ్యక్తులను బలపరిచేందుకు రాసే రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు

# ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు



జనగామ/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి18: ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ శతాబ్ది ముగింపు భారీ బహిరంగ సభకు రఘునాథపల్లి మండలం నుండి వాహనాలలో పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరగా జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి పార్టీ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం,మండల నాయకులు మడిగంటి సోమయ్య,గుండ్ల మురళి,గందె వెంకటేశ్వర్లు,అంజయ్య,సోమయ్య, సాదం అశోక్,కావటి కీర్తిక, గొంగళ్ళ వెంకటయ్య,చాడ ఎల్లయ్య,నాల్కపల్లి దావీదు, దయాకర్,గొంగల్లా మహేందర్, శ్రీకాంత్, గణేష్, ప్రవీణ్,సుధాకర్, మహేందర్,ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలి
- పాలేరు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరం న్యూస్)

సర్పంచ్ ఎన్నికల్లో 85% కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకొని రాష్ట్రానికి ఖమ్మం జిల్లా తలమానికంగా నిలిచింది రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి జిల్లాలో సాగునీటి పారుదల, విద్య, ఆరోగ్యానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జేఎన్టీయూ విశ్వవిద్యాలయం బ్రాంచ్, నర్సింగ్ కళాశాల, సాగునీటిపారుదలలో భాగంగా మున్నేరును పాలేరుకు లింక్ చేయడం వంటి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఖమ్మం జిల్లాలో చదువుకున్న నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారికి ఉద్యోగాలు కల్పించడమే మిగిలింది భారీ పరిశ్రమలు జిల్లాకు వస్తేనే ఇది సాధ్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలని దాంతోపాటు ముఖ్యమైన ప్రాజెక్టులను జిల్లాకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం కోరారు.

# ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహించటం అభినందనీయం





- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..
- ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన...
- ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18/ వైరా(అక్షరం న్యూస్)

ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు.. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్,టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది.. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు..వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్, ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు.. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.. కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.. పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.. ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు..

ఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో, సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. . ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా కొన్ని ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.. పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ప్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు..







# బిల్లుపాడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించిన టీడీపి నాయకులు,



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామలో జెకె నగరం సెంటర్లులో గల టీడీపీ దిమ్మె వద్ద ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు పూలమాలవేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జక్కంపూడి చంద్రశేఖర్, ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్,జక్కంపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లల్లో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండటం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం లో వేముల గోవిందు, జక్కంపూడి రమేష్,నాగేశ్వరావు పులపాల కృష్ణయ్య, రామకృష్ణ, కోటయ్య, కృష్ణయ్య, కృష్ణ, రాజేష్, మహేష్, మస్తాన్, సుబ్బారావు,టీడీపీ మండల నాయకులు. రామయ్య,. వెంకటేశ్వర రావు, కంత్రి, మహేష్, ప్రసాద్,నాయకులు . నాగయ్య, రాము, నరసింహారావు, నాగేశ్వరావు.లక్ష్మయ్య , శేషయ్య,టీడీపి కార్యకర్తలు ఎన్టీఆర్ , జక్కంపూడి అభిమానులు ఎన్టీఆర్అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ప్రైజ్ మనీ ఆశ్రమానికి అందజేత



జఫర్ గడ్, డిసెంబర్18, అక్షరంన్యూస్:ద

మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో జఫర్గడ్ మండల కేంద్రం చెందిన జఫర్గడ్ వారియర్ జట్టు మొదటి బహుమతి రావడంతో అట్టి మొదటి బహుమతిని మండల కేంద్రంలోని టీబీ తండాలో గల ప్రజాధరణ ఆశ్రమానికి క్రికెట్ నిర్వాహకులు క్రీడాకారులు జఫర్గడ్ వారియర్ ప్రైజ్ మనీని అందజేశారు.ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జఫర్గఢ్ వారియర్స్ టీముకు వచ్చిన బహుమతి మొత్తాన్ని రూ.15.116 మా ఇల్లు అనాథ ఆశ్రమానికి విరాళంగా అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో శ్రహృదయంతో అనాధాశ్రమానికి ప్రైజ్ మనీ ఇవ్వడం ఎంతో అభినందనీయమని ఆశ్రమ నిర్వాకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ వారియర్ క్రికెట్ టీం సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే అలుగునూర్ 8వ డివిజన్ ను అభివృద్ధి చేస్తా

- ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న..
- ఆశీర్వదించండి సేవ చేస్తా
- ముంజ శ్రీకాంత్ గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 18 (అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండల పరిధిలోని అలుగునూర్ 8 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం నాపై ఉండాలని ముంజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.డివిజన్ అభివృద్ధి కోసం ఆదివారం మేనిపెస్టో రిలీజ్ చేశారు.అలుగునూర్ డివిజన్ పరిధిలోని ఆడబిడ్డ జన్మిస్తే రూ.10,116 డిపాజిట్,చౌరస్తా వద్ద ప్రయాణికులు, డివిజన్ ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మిస్తాను. డివిజన్లో ఎవరు మరణించిన దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.5,000 వేలు, అలాగే స్మశాన వాటిక నిర్మాణం, డివిజన్ పరిధిలోని ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు వదిలిపెట్టిన వారికి తాత్కాలికంగా ఉండడానికి డివిజన్ పరిధిలోని బిల్డింగ్ నిర్మిస్తాను. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అలాగే నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేస్తాను. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తాను.అభివృద్ధి దిశగా ప్రణాళిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సహాయం గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత సమస్యలు, గ్రంథాలయం ఏర్పాటు వంటి 8 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు.పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను 8 వ డివిజన్ ప్రజల సహకారం తమకు తప్పకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం సీఎం రేవంత్ రెడ్డి





- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు..
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన..
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..
- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన..
- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం..
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం..
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,

## ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి- 18 (అక్షరం న్యూస్)

విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.

పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం

మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని, ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు. విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూలి మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609